క్లుప్తంగా

స్వాతంత్ర్య సమరయోధులు మార్గదర్శకులు



గుంటూరు రూరల్: స్వాతంత్ర్య సమరయోధులు మనకు మార్గదర్శకులని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకుని ప్రగతికి కృషిచేయాలని భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, డైరెక్టర్ ఏ. మాణిక్యవేల్ తెలిపారు. నిడుముక్కల గ్రామంలోని కంపెనీలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కంపెనీ అధ్యక్షురాలు ఎం. దివ్యభారతి వర్కర్స్ నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంపెనీ వర్కర్స్ పాల్గొన్నారు.

మలినేని కళాశాలలో వేడుకలు



గుంటూరు రూరల్: వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ కుమార్ జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు దేశభక్తి గీతాల్ని ఆలపించారు. నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. అప్పారావు, ప్రొఫెసర్ జె. కిశోర్ బాబు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

దేశమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు



మంచాల(చేబ్రోలు): మండలం మంచాల గ్రామ దేవత దేశమాంబ అమ్మవారికి శ్రావణ మాసం రెండో వారం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. దేశమాంబ అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

కేరళ వరద బాధితుల సహాయార్థం నిధి సేకరణ



లక్ష్మీపురం: కేరళలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా వయనాడ్ జిల్లాలో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. మానవతా దృక్పథంతో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి సేకరించిన రూ. 24,500ను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తికి గురువారం నేతలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ గుంటూరు జిల్లా నాయకత్వం ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలతో పాటు ప్రకృతి విపత్తులు సమయంలో మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాత గుంటూరు ఎస్‌హెచ్ ఓగా సోమయ్య

పట్నంబజారు: పాత గుంటూరు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వై. వీర సోమయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా నెల్లూరు నుంచి ఆయన ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న రమేష్‌బాబును వీఆర్‌కు పంపారు. 2007 బ్యాచ్‌కు చెందిన వీర సోమయ్య నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎస్‌ఐగా పని చేశారు. 2017లో సీఐగా పదోన్నతి పొందిన ఆయన నెల్లూరు జిల్లాలోని స్టేషన్లతో పాటు వివిధ విభాగాల్లో విధుల్ని నిర్వర్తించారు.



పొన్నూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న అంబటి మురళీకృష్ణ



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతాలు పాడుతున్న విద్యార్థులు



పట్టణంలోని మదర్సాలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్



ఆర్టీసీ సిబ్బందికి బహుమతులు అందిస్తున్న డీఎం అజిత కుమారి



మామిళ్లపల్లిలో వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ యానాదిరావు

స్వాతంత్ర్య స్ఫూర్తి .. వెలిగిన చైతన్య దీప్తి



తాళ్లపాలెంలో వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వీరయ్య



పోలీస్ స్టేషన్లో వేడుకల్లో పాల్గొన్న ఏఎస్ఐలు, విద్యార్థులు



వివా, వీవీఐటీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కల్నల్ రవిశేఖర్ సిన్హా, ప్రిన్సిపల్ మల్లికార్జునరెడ్డి



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ బస్‌బాబు, ప్రిన్సిపాల్ తదితరులు



పెదనందిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద వేడుకలు

పొన్నూరు: 78వ స్వాతంత్ర్య వేడుకలు పొన్నూరు నియోజకవర్గంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. స్వేచ్ఛా వాయువులు అందించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతీయ నాయకుల వేషధారణలతో మెరిసిపోయారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ప్రాణత్యాగాలు చేసిన ప్రముఖుల గురించి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. వారి స్ఫూర్తితో యువత ముందుకుసాగాలని సూచించారు. అనంతరం నృత్య ప్రదర్శనలు, ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

- పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, వైఎస్సార్ సీపీ నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, గేరా సంజీవ్, ఎండేటి వెంకట సుబ్బయ్య, దేవరకొండ గోపి, సుభాని పాల్గొన్నారు.
- మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నూరు జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులు, మున్సిపల్ కమీషనర్ నయీం అహ్మద్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- పట్టణంలోని 25 వార్డులోని ఎంఎం మదర్సా ఇంగ్లిష్ మీడియం స్కూల్లో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- ఇటికంపాడు రోడ్డులోని ది పొన్నూరు ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.
- పట్టణంలోని రేపల్లె బస్‌స్టాప్ వద్ద ఆటోస్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పొన్నూరు నిడుబ్రోలు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.
- ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ అజిత కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.
- పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ఐ సుభాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు ఆంజనేయులు, శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.
- మండలంలోని బ్రాహ్మణకోడూరు చైల్డ్ హోమ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తిరుమలశెట్టి ఉమాశంకర్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.
- మండలంలోని మామిళ్లపల్లిలో సర్పంచ్ జాలాది యానాదిరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- మండలంలోని తాళ్లపాలెంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చుండూరు వీరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివా,వీవీఐటీ సంస్థలలో వేడుకలు

పెదకాకాని: వివా, వీవీఐటీ సంస్థల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, క్రీడా విభాగాల అధ్వర్యంలో త్రివర్ణ పతాకాలతో నిర్వహించిన ప్రదర్శన, ర్యాలీ ఆకట్టుకుంది. ఎయిమ్స్ అమరావతి సూపరింటెండింగ్ ఇంజనీర్ లెఫ్టినెంట్ కల్నల్ రవిశేఖర్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమములో డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె. శ్రీనివాసరావు, వీవీఐటీ ప్రిన్సిపాల్ వై. మల్లికార్జునరెడ్డి. వివా ప్రిన్సిపల్ సీహెచ్. సరళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐటీ ప్రోగ్రాం కోర్డినేటర్ మాధవి, కళాశాల ఎన్‌సీసీ అధికారులు బిబన్ బాషా, అళ్ల శ్రీవాణి, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ ఎస్. అరుణ్, డాక్టర్ ఎం. గిరిధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రెసిడెన్సీలో ఘనంగా వేడుకలు

చేబ్రోలు: స్థానిక ప్రెసిడెన్సీ హైస్కూల్‌లో గురువారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల పెరేడ్‌కు హైస్కూలు నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికవ్వడంపై డైరెక్టర్ వాసిరెడ్డి బస్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో చేబ్రోలు నుంచి పలువురు పాల్గొన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ వి. ఆశాలత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్‌కే నాగూర్ మీరావలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

అమరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

పెదకాకాని: ఎందరో అమర వీరుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవమని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, ఎంపీడీఓ బి.వి. మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, ఎంఈఓలు డి. బలిరాం, శంకరరాజు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

- మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నూతన దుస్తులు ధరించి జాతీయ జెండాలతో సందడి చేశారు.
- పెదకాకానిలో గల దేవాదాయశాఖ రాష్ట్ర ట్రిబ్యునల్ కార్యాలయంలో చైర్మన్ కె.వి.ఎల్. హరినాథ్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ మెంబర్ ముప్పా పద్మ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, స్టాండింగ్ కౌన్సిల్స్, సిబ్బంది పాల్గొన్నారు.
- తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంతో పాఠశాల చిన్నారులతో కలసి తహసీల్దార్ పి. రత్నం జెండా వందనం చేశారు. వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.
- పెదకాకాని శివాలయంలో ఉప కమిషనర్ దాసర శ్రీరామవరప్రసాదరావు జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.
- పెదకాకాని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ పుసులూరి ప్రవీణ దీప్తి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగం ఆదర్శనీయం

కాకుమాను:పెదనందిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.శంకర్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు మనం స్వేచ్ఛగా జీవించడానికి కారణం ఎందరో మహనీయుల త్యాగఫలమే కారణమని తెలిపారు. నేటి విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- కాకుమాను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువుల కోసం పోరాడిన యోధుల్ని స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.
- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ముజావర్ షేక్ గుల్జార్ బేగం మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందన చేశారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, ఎంపీటీసీ సభ్యులు కానుగుల పరమేశ్వరరావు, జూపూడి ఏసేబు, మండల కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో వేడుకలు

గుంటూరు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం ఎంతో మంది మేధావులు, సమరయోధులు మనకు ఇచ్చిన గొప్ప వరమని కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి తెలిపారు. గురువారం చౌడవరంలోని కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

- గోరంట్ల గ్రామంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- చౌడవరంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ ట్రాన్స్‌కో గుంటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రత్తిపాడు మంగయ్య పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, జగదీష్‌కుమార్ మద్దినేని, కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ, ట్రెజరర్ కె. కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ కె. రవీంద్ర, ఏవో డైరెక్టర్ ఎస్.వి.శ్రీనివాస రావు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- నగర శివారుల్లోని లాం నందున్న చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి. ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్ డీన్ జె. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
- వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటనందున్న రైతునేస్తం ఫౌండేషన్‌లో చైర్మన్ వై. వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వేడుకలు

గుంటూరు రూరల్: ఎందరో మహానుభావులు ప్రాణాల్ని త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. ఏటుకూరు బైపాస్‌లోని నియోజకవర్గం కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. బలసాని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎందరో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక స్వాతంత్ర్యాన్ని సాధించి పెడితే, నేటికి భారతదేశం పెత్తందారుల చేతిలో నలిగిపోతూనే ఉందన్నారు. పేదలను పట్టించుకునే ప్రభుత్వాలు మన దేశంలో, రాష్ట్రంలో లేకుండా పోయాయని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న బలసాని కిరణ్‌కుమార్

విజ్ఞాన్‌లో ఘనంగా వేడుకలు

చేబ్రోలు: దేశం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు మొదలవ్వాలన్నా విద్యార్థులతోనే సాధ్యమని విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పి. నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంత సృజనాత్మకత ఉంటే దేశం అంత వృద్ధిలోకి వస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఎం.ఎస్. రఘునాథన్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు జీవితాల్ని త్యాగం చేశారన్నారు. వారి త్యాగాల్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని జాతీయ భావం పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాల్ని అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ లావు రత్తయ్య పాల్గొన్నారు.



వేడుకల్లో వైస్ చాన్సలర్ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎం.ఎస్. రఘునాథన్ తదితరులు



కాకుమాను తహసీల్దార్ కార్యాలయం వద్ద వేడుకలు



కాకుమాను మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు



పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు



పెదకాకానిలో జెండాకు వందనం చేస్తున్న రాష్ట్ర ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ హరినాథ్



పెదకాకాని శివాలయంలో వేడుకలు



వేడుకల్లో కళ్ళం కళాశాల యాజమాన్యం



సెయింట్ ఆన్స్ కళాశాలలో జెండా వందనం



ఆర్‌వీఆర్‌జేసీలో వందన సమర్పణ



చలపతి కళాశాలలో వేడుకలు



రైతునేస్తం ఫౌండేషన్‌లో వేడుకలు

త్యాగధనులను స్మరించుకోవాలి

గుంటూరు రూరల్: ప్రాణాలకు తెగించి భారతావనికి స్వాతంత్ర్యాన్ని సాధించిన త్యాగధనులను నిత్యం స్మరించుకోవాలని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తెలిపారు. నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు తదితరులున్నారు.

- పెదపలకలూరులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



పెదపలకలూరులో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి తదితరులు



మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ ఇంటూరి పద్మావతి తదితరులు